

గురువులు
సాయి బాబా
షిరిడి హారతులు


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020120035493

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in




అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

షిరిడీ హారతులు

అంకితము

సమర్థ సద్గురువు, మద్గురువు
శ్రీ సాయిబాబా పాదకమలములకు



నీ పాదకమల సేవయు
నీ పాదార్చకులతోడి నెయ్యము నితాం
తాపార భూత దయయును
దాపస మందార। నాకు దయసేయఁగదే।

రచయిత :
ఆలూరు గోపాలరావు

వుంచినాడు. బాబా ఆ పాటలను భీష్మచే పాడి
మఱలా అతని తలపై చేయపెట్టి ఆశీర్వదించగ
ఆ భీష్మకు స్ఫూర్తి కలిగి పాటలు ధారగా వ్రాసి బాబ
వినిపించినాడు. అంటే బాబాయే ఈ హారతి పాట
వ్రాయించుకున్నారు. దాసగణుమహారాజు కొన్ని పాట
ఉపాసనీబాబా సంస్కృతములో కొన్ని పాటలు వ్రాసిన
"ఆరతి సాయిబాబా" అనే పాటను మాధవరావు అడ్క
అనే భక్తుడు వ్రాసినాడు. నానాసాహెబ్ చాందోర్క
ఈ పాటలను పరిశీలించి సరిగా యున్నవంటేనే హార
లలో చేర్చేవారు.

ఈ హారతులు సంస్కృతము, మరాఠి, హి
భాషలలోయున్నవి. సాయంత్రం గం. 6-15 ని.ల
ఇచ్చే హారతికి ఒకేవత్తితోను, మిగిలిన మూడు హారతు
5 వత్తులతోను, ధూప, దీప, నైవేద్యములు పెట్టి హ
తులు యిచ్చేదరు. రాధాకృష్ణమాయి కృషివలన బా
సముఖములో ఈ హారతులు యిచ్చుట ప్రారంభమైన
1908 నుండి మొదటగా మేఘశ్యాముడు, అత
మరణానంతరము బాపుసాహెబ్ జోగ్ నిత్యము నాలు
వేళలసాయిసన్నిధిలో ఈ హారతులు ఇచ్చినారు. 191
డిశంబరు 10వ తేది నుండి చావడిలో రోజుమార్చిరో
రాత్రి శేజహారతి, ఉదయం కాకడ హారతి యిచ్చు
ప్రారంభించినారు. ఇప్పుడు ఈ హారతులన్ని మసీదు
కాని, చావడిలోకాని యిచ్చుచున్నారు ...

III

బాబా ఈ హారతులలో పాల్గొనుటకు ప్రోత్సహించే వారు. ఒకసారి భక్తులు హారతులు ప్రారంభించబోవు చుండగా సాయి "హారతి కొంచము ఆగి ప్రారంభించండి" అని ఆదేశించారు. కారణమడిగిన భక్తులతో "ఆటాంగావాడు జాగుచేస్తున్నాడు" అని అన్నారు. కొద్దిసేపట్లో ఒక టాంగా వచ్చి ఆగింది. ఆ టాంగాలో వచ్చిన ఒక భక్తుడు వచ్చి ఆ హారతిలో పాల్గొన్నాడు. ప్రయాణములో ఆలశ్యము జరిగినా, ఆ భక్తునికి హారతిలో పాల్గొనే అవకాశాన్ని బాబా కలిగించారు. ఇంకొకసారి ఒక భక్తుని బాబాయే భోజనానికి పంపారు. ఆ భక్తుడు వచ్చేంతవరకు ఆరతిని ప్రారంభించనీయలేదు. అతడు భోజనంచేసి వచ్చి ఆరతిలో పాల్గొన్న తరువాతనే ఆరతి ప్రారంభించారు.

ఈ హారతుల సమయములో మాత్రము బాబా తన ఆసనముపై ప్రశాంతముగా కూర్చునేవారు. ఎంతో ప్రసన్నంగా ఉండేవారు. మధ్యాహ్న హారతి అయిన తరువాత బాబా మశీదు బయటకు వచ్చి రోడ్డు ప్రక్కన మసీదు ముందు గోడ ప్రక్కన నిలుచుండి ప్రేమతో - దయతో భక్తులకు ఊది ప్రసాదము పంచిపెట్టేవారు. బాబా భక్తుల చేతులలో ఊది పోయుచు ఆ భక్తుల నుదిటిపై తన చేతితో ఊదిని పెట్టేవారు. "అన్నా! మధ్యాహ్న భోజనమునకు పొమ్ము" బాబా। బసకు పో। "బాపూ భోజనము చేయుము." అని ప్రతిభక్తుని సాయి

ఆదరముగా పల్కరించి పంపెడివారు. ఈ హారతులు పూర్తి అయిన తరువాత భక్తులు బాబా పాద తీర్థమును తీసుకునేవారు.

జామ్నేరులో నానాసాహెబ్ చాందోర్కర్‌కుమార్తె మైనతాయి ప్రసవవేదనపడుచూ సుఖప్రసవమగు పరిస్థితి లేనప్పుడు, నానాసాహెబ్ జామ్నేరులోనే వుండి బాబాను తలచుకొనగనే బాబా షిరిడీలో వుండి రాంగిరిబువాచేత ఊది మఱియు "ఆరతి సాయిబాబా"అనేపాట వ్రాయించి యిచ్చి పంపగా, మైనతాయికి ఆ ఊదిని నీటిలో కలిపి యిచ్చి ఆరతి పాటపాడగనే ఆమె సుఖప్రసవమైనది. మన కష్టములను తీర్చునవి ఈ హారతులు.

బాబా తన దేహత్యాగము, తన అవతార సమాప్తి కాదని నిరూపించుటకు ఈ హారతులు కొనసాగించు ఆదేశమునుఇచ్చారు బాబా తన పవిత్ర దేహత్యాగము చేసిన మఱురోజు ఉదయము లక్ష్మణ మామజోషికి స్వప్నములో బాబా కనుపించి "బాపుసాహెబ్ జోగ్ నేనుమరణించితి ననుకొనుచున్నాడు. అందుచే అతడు రాడు. నీవువచ్చిపూజచేసి ఆరతినిమ్ము" అని చెప్పగా, సనాతనాచార పరుడైన జోషి, మౌర్వీలు ఆటంక పరచుచున్ననులెక్కించక, బాబా భౌతిక నిర్జీవ దేహమునకు పూజ చేసి హారతి యిచ్చెను. తరువాత హారతులు మామూలుగా యివ్వబడినవి. యీనాలుగు హారతులు యిప్పుడు బాబా దేహమును సమాధి చేయబడిన సమాధి

V

ఈ హారతి పాటలన్నింటిని "సాయినాథుని సగుణోపాసన" అనెడి పుస్తకరూపముగా దాదాసాహెబ్ ఖాపర్డే తన స్వంత ఖర్చుతో అనాడే ముద్రించినారు. 1923 తరువాత సాయి సంస్థానము మఱల భక్తులకు అందించినది. షిరిడీ దర్శించు భక్తులు ఈ హారతులలో పాల్గొనుటకే ప్రాధాన్యత ఇచ్చెదరు. బాబాకు జరుపు కార్యక్రమములలో ఇదే ముఖ్యమైనది. షిరిడీలోనే కాక ప్రతి సాయిమందిరములో ఈ హారతులు యిస్తూవుండుట వలన కొన్ని వేల గొంతులు ఒకే సమయములో సాయినాథుని ప్రార్థించుట లోక కళ్యాణమునకు నిదర్శనము. తల్లిని ఒక్క బిడ్డ పిలిస్తేనే ఏలాపలుకుతుందో, కొనివేల బిడ్డల పిలుపు ఒకేసారి వినేసాయితల్లి ఎందుకు ఊరుకుంటుంది?

తన భక్తులు ఉదయం గం. 5-00 లకే అనగా బ్రహ్మీముహూర్తములోనే లేవవలెనని, లేస్తూనే తన చింతనతో కాకడహారతిలో పాల్గొనుట, వైద్యుడు రోగికి ఆరు గంటల కొకసారి మందులుయిస్తూ ఆరోగ్యవంతుని చేసినట్లు, తన నుండి ఆశ్రితుని మనస్సును మరలకుండునట్లు యీ హారతులు మధ్యాహ్నం గం. 12-00 లక్కు సాయంత్రం గం. 6-00 లకు ఏర్పాటుచేసి, రాత్రి గం. 10-00 ల హారతితో తనను మనస్సునందు నిలుపుకొని పరుండునట్లు చేసి, భ్రమరములా

మనచుట్టు పరిభ్రమించు సాయిలీల లేమని తెలుసుకొన గలము.

మందిరములలోనేకాదు, యిండ్ల వద్ద కూడ ఈ హారతులు యిచ్చు భక్తులెందరో కలరు. వారు సాయి అనుగ్రహముతో కోర్కెలు తీర్చుకొనుట తెలిసినదే. కొందరు ఉద్యోగులు, వ్యాపారులు నియమముగా ఈ హారతులు ఇవ్వలేనివారు, వారు ఎచటవున్నా ఆ సమయములలో హారతుల పుస్తకము తీసి మనస్సులో చదువుకొనుట కలదు.

అట్టి ఈ హారతులకు తాత్పర్య సహితముగా ప్రింటు చేయించి, తక్కువ రేటుకు భక్తులకందిచ్చి సాయితత్త్వప్రచారము చేయవలెననే సంకల్పము మా షిరిడీ సాయి సేవా మండలి నిర్ణయించి ఈ పని నాకప్పగించినది. ఇది సాయి సంకల్పముగా నేను నిర్ణయించుకొని, తాత్పర్యము వ్రాయ సంకల్పించగనే శ్రీ మన్నవ సత్యముగారు తాము వ్రాసిన తాత్పర్యసహిత హారతుల పుస్తకముపంపి, దానిని ప్రింటుచేయించుకొనమని తెలిపిరి. నన్ను ప్రోత్సహించిన శ్రీ మన్నవ సత్యముగారికి నా కృతజ్ఞతను తెలుపుకొనుచున్నాను. యీ పుస్తకమును పరిగణలోనికి తీసికొని సాయిబాబా నాకు స్ఫురింపజేసిన విధముగా ప్రతి శ్లోకమునకు

తాత్పర్యము వ్రాసి, హారతులలో అక్షర దోషములను కూడ పరిశీలిస్తూ, టేపురికార్డు ద్వారా ఈ హారతుల పాటలు వినుచూ సవరణచేసుకొంటూ, పెద్దల సలహా-సహకారములను స్వీకరిస్తూ, హారతుల ప్రింటులో ప్రూఫ్ రీడరుగా కూడ భాధ్యతలు నిర్వహించినాను. యింకా అక్షర దోషములుండవచ్చు. అట్టిదోషములను మరుసటి ప్రింటులో సరిచేయగలము.

ప్రతి సాయి భక్తుడు ఈ హారతులలో ప్రతి శ్లోకమునకు క్రింద యివ్వబడిన అశ్లోక భావమును చదువుకొనుచూ, పూర్తి అర్థమును తెలుసుకొని అర్థవంతముగా ఆర్తితో పాటలు పాడుచూ సాయి అనుగ్రహము పొందుదురుగాక। అన్నిసాయిమందిరముల వారు ఈ నాలుగు హారతులు తమ మందిరములలో యిచ్చే ఏర్పాటు తప్పక చేయగలరు. మా సాయి మందిరము వారివలె అన్ని సాయి మందిరములవారు భావముతోగల షిరిడీ హారతుల పుస్తకములను తక్కువ రేటుతో భక్తులకు అందించుచూ, హారతులలో పాల్గొనునట్లు ప్రోత్సహించ గలరు. యీ హారతులకు తాత్పర్యము వ్రాయుటకు ప్రోత్సహించి, యీ హారతుల భావనలో నామనస్సును ఏకాగ్రత పరచుకొను అవకాశము కలిగించిన మా షిరిడీ సాయి సేవా మండలి కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞత తెలుపుకొనుచున్నాను.

యీ హారతుల పుస్తకములో అక్షర దోషము దొరలనీయక సుందరముగాను, త్వరగాను ప్రింటుచేసిన శ్రీ సాయిరాం ప్రింటర్స్ నిర్వాహకులు K. సాంబశివరావు, వారి సిబ్బందికి నా కృతజ్ఞతలు.

ఈ అవకాశమును కలిగించి, నన్ను అనుగ్రహించిన నా తండ్రి సద్గురు సాయినాథుని పాద పద్మములకు నమస్కరించుకొనుచూ....

మీ
ఆలూరు గోపాలరావు
సంకలనకర్త
భావనగర్ కాలనీ
పొన్నూరు - 522 124
గుంటూరు జిల్లా.





ఓం శ్రీ సాయిరాం - గురుదేవదత్త

గోదావర్యాః ప్రవాహో విలసతి
యదుదక్ పార్శ్వతో యోజనైకమ్
ప్రాదుర్భూ త్వాత్మ భూ త్యా
నిజ జనిత మహా శిలధీ క్షేత్రధామ్ని

సర్వజ్ఞాతీయ వృందైర్వి విధజనపదా
దాగతైస్తూయ మానః
పూర్ణబ్రహ్మైవ సాక్షాద్విజ యతి భువనం
పావయన్ సాయినాథః

గోదావరి నదీ ప్రవాహమునకు ఉత్తర భాగమున ఎనిమిది మైళ్ళ దూరములో శిలధి (షిరిడీ) అను క్షేత్రమున ఆత్మైశ్వర్యముతో సర్వజ్ఞానుల చేత వివిధ భక్తుల చేత స్తుతింపబడుచున్న పూర్ణ బ్రహ్మ స్వరూపుడగు శ్రీ సాయినాథుడు సాక్షాత్కరించి భూమండలమును పావనము చేయుచున్నాడు.

షిరిడీలో ప్రతిరోజు ఉదయం గం. 5-00 లకు సాయి మందిరము తెరువగనే ఎల్. పి. రికార్డు పై వినిపించే మూడు పాటలు. ఈ మూడు పాటలు పూర్తి ఐన తరువాత సరిగా గం. 5-15 లకు శాకడ హారతి ప్రారంభమగును.

1. ఉఠా - ఉఠా సకళ జనా
భాసీస్మరా - గజానా
గౌరీ హరాచ నందన
గజవదనా గణపతీ
ఉఠా - ఉఠా సకళజనా

థాని అనుని సుఖ మూర్తి
స్తవన కరా యేకేచిత్తీ
తో దేహీన జ్ఞాన మూర్తీ
మోక్ష సుకసో ఝూ - శో
ఉఠా - ఉఠా సకళజనా

సోనిజ భక్తాచా దాతా
వంద్య సురవరా సమస్తా
త్యాసి ద్యాషా భవ భయచింత
విఘ్నవాసా నివారీ
ఉఠా - ఉఠా సకళజనా

తోహా సుఖాతా సాగర
శ్రీగణరా - జ మోరేశ్వర

భావీ వినవితో గిరిధారా
భక్తవ్యాతా హిహానీ

ఉఠా - ఉఠా సకళజనా
భా సీస్మ్రరా గజాననా
గారీ హరాచ వందన
గజ వదనా గణపతీ
ఉఠా - ఉఠా సకళజనా

2. ఘనా శ్యామ సుందరా....
ఘనా శ్యామ సుందరా శ్రీధరా
అరుణోదయ ఝ్యాలా....
ఉఠిలవకరి, వనమాలీ - వనమాలీ
ఉఠిలవకరి వనమాలీ
ఉదయాచరీ, మిత్ర ఆలా -
ఘనా శ్యామ సుందరా

ఆ .... ఆ ....
అనంద కంద ప్రభాతధారీ
ఉఠి కరణీ రాశీ
ఉఠి కరణీ రాశీ
పాహె ధా రక్షీర పాత్ర ఘేవుని
ధేను హంభరతే ....
లక్ష్మి తాతి వాసు రేహరీ

ధీ నోత్తన పాణా లా
ఉరిలవకరి, వనమాలీ - వనమాలీ
ఉరిలవకరి వనమాలీ
ఉదయాచరీ, మిత్రఅలా
ఘనాశ్యామ సుందరా

సాయంకాలే పకేమిశే
ద్విజగణ అవషే వృక్షి
అరుణోదయ హెూ తాచందాలి
కరావయా పక్షి
ప్రభాత కాలీ ఉరిలీ సాగరీ తీర్థప్రథలక్షి
కరుణి సడా సౌమార్ధన గోపీ....
తుంభగవుని కుక్షి
యమునా దశాతి రాధేముకుంద
యమునా దశాతి రాధేముకుంద
దధ్యోధన భక్షి

ఘనాశ్యామ సుందరా శ్రీధరా
అరుణోదయ ధ్యాలా
ఉరిలవకరి, వనమాలీ - వనమాలీ
ఉరిలవకరి వనమాలీ
ఉదయాచరీ, మిత్రఅలా
ఘనాశ్యామ సుందరా శ్రీధరా
అరుణోదయ ధ్యాలా ....

3 ఓం జయ జగదీశహరే। స్వామి జయ జగదీశహారే।
భక్తజనోంకే సంకట్। భక్తజనోంకే సంకట్।
క్షణమే దూర్ కరే। ఓం జయ జగదీశహరే।

జో ధ్యావే ఫల్ పావే దుఃఖబిన్‌సే మన్‌కా
స్వామి దుఃఖ్ బిన్ సే మన్‌కా
సుఖ సంపతి ఘర్ ఆవే। సుఖ సంపతి ఘర్ ఆవే
కష్టమిటేతన్‌కా। ఓం జయ జగదీశహరే।

మాత పితా తుమ్ మేరే శరణు గహూ కిస్‌కీ
స్వామి శరణు గహూ కిస్‌కీ
తుమ్ బిన ఔరన దూజా। తుమ్ బిన ఔరన దూజా
ఆశకరూ కిస్‌కీ। ఓం జయ జగదీశహరే।

తుమ్ పూరణ్ పరమాత్మ తుమ్ అంతర్యామీ
స్వామి తుమ్ అంతర్యామీ
పరబ్రహ్మ పరమేశ్వర। పరబ్రహ్మ పరమేశ్వర
తుమ్‌జగ్‌కే స్వామి। ఓం జయ జగదీశహరే।

తుమ్ కరుణాకే సాగర్-తూమ్ పాలన కరతా
స్వామి తుమ్ పాలన కరతా
మై మూరఖ్ అజ్ఞాని। మై మూరఖ్ అజ్ఞాని
కృపాకరో భరతా। ఓం జయ జగదీశ హరే।

తుమ్ హెూ ఏక్ అగోచర్ సబ్‌కే ప్రాణపతీ
స్వామి సబ్‌కే ప్రాణపతీ
కిస్ విధ్ మిసూందయామయి
కిస్ విధ్ విసూందయామయి
తుమ్‌కో మైకుమతి। ఓం జయ జగదీశహరే।

దీనబంధు దుఃఖ హర్‌తా, తుమ్ రక్షామేరే।
స్వామి తుమ్ రక్షామేరే
అపనే హాద్ బఢా హెూ, అపనే హాద్ బఢా హెూ।
ద్వారకఢా తేరే। ఓం జయ జగదీశహరే।

విషయ వికార్ మిటావో-పాప్ హరో దేవా।
స్వామి పాప్ హరో దేవా।
శ్రద్ధాభక్తి బఢావో. శ్రద్ధాభక్తి బఢావో
సంతన్‌కి సేవా। ఓం జయ జగదీశహరే.

తన్ మన్ ధన్ సబ్ హైతేరా। స్వామి సబ్‌కుచ్ హైతేరా
స్వామి సబ్ కుచ్ హైతేరా
తేరా తుఝ్ కో అర్పణ్। తేరా తుఝ్‌కో అర్పణ్
క్యాలాగే మేరా।

॥ఓం జయ॥ (3సార్లు)

★

షిరిడీలో ప్రతిరోజు ఉదయం గం. 5-15 లకు హారతి యివ్వబడుచున్నది. అట్లే మన రాష్ట్రంలోని చాలా సాయి మందిరములలో అదే సమయమునకు ఈ హారతి యిచ్చుచున్నారు. ఈ హారతిలో భక్తులు స్నానము చేసి శుచియై పాల్గొందురు. అట్లు స్నానము చేయుటకు కొందరికి అవకాశము యుండకపోవచ్చును. వారు ఈ క్రింది శ్లోకమును చదువుకొని, మనస్సును నిర్మలముచేసి శుచి కావలెను.

అపవిత్రః పవిత్రోవా! సర్వావస్థాంగతోపివా!
యఃస్మరేత్పుండ రీకాక్షం! సభాహ్యాభ్యంతరశ్శుచిః॥

అశుచియై యుండనీ, శుచియై యుండనీ, ఎట్టి అవస్థలో యుండనీ, ఎవరు సర్వాంతర్యామియైన విష్ణువును (సాయినాథుని) స్మరింతురో వారుబాహ్యాంతర శుచిగల వారగుదురు.

స్నానము చేయలేదని హారతిలో పాల్గొను అదృష్టమును పోగొట్టుకొనక, పవిత్రమైన మనస్సుతో సాయి ఈ దివి ధరించి, అందరు ఈ హారతులలో పాల్గొని సాయి కృపను పొందగలరు.

కాకడ హారతి

(మేలుకొలుపు హారతి ప్రార్థన.)

[ప్రతి రోజు ఉదయం గం. 5-15 లకు యిచ్చేహారతి]

సాంబ్రాణి గుగ్గిలములతో ధూపమువేసి, దీపము వెలిగించి, అగరు వత్తులు వెలిగించి, వెన్నసైవేద్యము పెట్టిన తరువాత ఐదువత్తులతో ఈ హారతి ఈయవలెను. పంచారతిలో ఐదు వత్తులను వెలిగించి, ఆ పంచారతిని ఒక పళ్ళెములో నుంచుకొని బాబా ముందు నిలబడి యివ్వవలెను.

ప్రాతస్తవము।

జోడూనియా కర చరణీ - ఠేవిలా మాథా!
పరిసావీ వినంతీ మాఝీ - పండరీనాథా॥ 1

తా॥ చేతులను జోడించి నా శిరస్సును నీ పాదములపై యుంచినాను. ఓ పండరీనాథా! ఓ సద్గురు సాయినాథా! నాయొక్క ప్రార్థనను వినుము.

అసోనసో భావ ఆలో తుఝియా ఠాయా!
కృపాదృష్టి పాహేమ జక దే-సద్గురు రాయా॥ 2

తా॥ నీయందు భక్తిభావముతోనో, భక్తిభావములేకయో నీదగ్గరకు వచ్చితిని. ఓ సద్గురురాయా! నీవు నన్ను దయా దృష్టితో చూడ ప్రార్థించుచున్నాను.

అఖండీత సావే ఐసే - వాటతే పాయీ।
సాండూనీ సంకోచ్‌ఠావ్ - థోడాసా దేఈ॥ 3

తా॥ ఎప్పుడూ నీపాద సేవను చేయుచు వుండవలెనని కోరిక. నాయందు సంకోచమును విడచి నీపాదముల దగ్గర చోటు నీయుము.

తుకామ్హణే దేవా మాఝీ - వేడీవాకుడీ।
నామే భవపాశ్ హాతీ - ఆపుల్యాతోడీ॥ 4

తా॥ తుకారామ్ చెప్పినట్లుగా మేము చేయు నీ నామ స్మరణలో దోషములెన్ని యున్నను నీవు మమ్ము క్షమించి ఈ మాయా సంసార కర్మబంధము నుండి విముక్తి చేయుము.

2. ప్రాతస్తవము

ఉఠా పాండురంగా ప్రభాత - సమయో పాతలా।
వైష్ణవాంచా మేళా గరుడ - పారీ దాటలా॥ 1

తా॥ ఓ పాండురంగా। ప్రభాత సమయమైనది వైష్ణవ భక్తసమూహమంతయు గరుడ స్తంభము వద్ద నిలచియున్నారు.

గరుడపారా పాసుని మహా - ద్వారా పర్యంత
సురవరాంచీ మాందీ ఉభీ-జోడునీ హాత్॥ 2

తా॥ గరుడస్తంభమువద్ద నుండి మహాద్వార పర్యంతము దేవతాది శ్రేష్ఠులందరు బారులుతీరి చేతులుజోడించు కొని నీ దర్శనము కొఱకు వేచియున్నారు.

శుకసనకాదిక నారద తుంబర-భక్త్యాంచా కోటీ।
త్రిశూలఢమరూ ఘేఉని ఉభా-గిరిజేచా పతీ॥ 3

తా॥ శుకమహర్షి, సనకాదులు, నారద - తుంబురాది భక్తకోటి మఱియు గిరిజా పతియైన శంకరుడు త్రిశూలమును, ఢమరుకమునుధరించి నీదర్శనమునకై నిలచియున్నారు.

కలియుగీచా భక్తనామా-ఉభా కీర్తనీ।
పాఠీమాగే ఉభీడోళా-లావునియా జనీ॥ 4

తా॥ నీ అభంగములు కీర్తించుచున్న కలియుగ భక్తాగ్రేశ్వరుడైన నామదేవు మఱియు నీ పాదదాసియైన జానాబాయి కూడ నీదర్శన భాగ్యము కొఱకు నిలచియున్నాను.

3. ప్రాతస్తవము

ఉఠా ఉఠా శ్రీసాయినాథ-గురు చరణ కమలదావా!
ఆధివ్యాధి భవతాపవారునీ-తారా జడజీవా॥ 1

తా॥ ఓ సాయినాథా! లేలెమ్ము. నీ దివ్య గురుచరణ కమలముల దర్శన భాగ్యమును ప్రసాదింపుము.

మందబుద్ధులమైన మమ్ము దారిద్ర్య రోగాది సంసార తాపములనుండి తరింపజేయుము.

నేలీ తుహ్మీ సోడునియా భవ-తమరజనీ విలయా!
పరిహీ అజ్ఞానాసీ తుమచీ-భులవి యోగమాయా।। 2

తా।। సంసారమనే అజ్ఞానాంధకారము నిన్ను అంటుకొనలేదు. అయితే నీ యొక్క యోగ మాయ వలన అజ్ఞానులమైన మమ్ము ఆ అంధకారమనే మాయ ఆవరించియున్నది.

శక్తిన అహ్మా యత్కించి తహీ-తిజలాసారాయా।
తుహ్మీచ్ తీతే సారునిదావా-ముఖ జనతారాయా। 3

తా।। ఆ మాయనుండి బయట పడుటకు మాకు కొంచెము కూడ శక్తిలేదు. ఆ మాయనుంచి మేము విముక్తులమగుటకు నీముఖ దర్శనమును కలిగించుము.

భో సాయినాథ మహారాజ-భవతిమిర నాశకరవీ।
అజ్ఞానీ అహ్మీకితీ తవ-వర్ణావీ థోరవీ।। 4

తా।। ఓ సాయినాథ మహారాజా! సూర్యుడే విధముగా చీకటిని పోగొట్టి ప్రకాశమును కలిగించుచుండెనో ఆవిధముగా నీవు కూడ మా అజ్ఞానమనే అంధకారమును తొలగించి భక్తిమార్గమును ప్రసాదింపుము

తీవర్ణితా భాగలే-బహువదని శేష విధికవీ।
సకృప హెూ ఉని మహిమా-తుమచా తుహ్మాచ
వదవావా॥ 5

ఆధి వ్యాధి భవతాపవారునీ-తారా జడ జీవా।
॥ ఉతా ॥

తా॥ సహస్ర ముఖములుగల ఆదిశేషునకే నీమహిమను వర్ణించ సాధ్యము కాకపోతే, అజ్ఞానులమైన మేము నీ మహిమను ఏమి వర్ణించగలము. అందు వలన మాపై దయతో నీ మహిమలను నీవే తెలుపుము.

భక్తమనీ సద్భావధరునిజే-తుహ్మా అనుసరలే।
ధ్యాయస్తవతే దర్శన తుమచే-ద్వారి ఉభే ఠేలే॥ 6

తా॥ భక్తులు నిర్మలమైన మనస్సుతో నిన్ను అనుసరించుటకు, ధ్యానించుచూ నీ దర్శనమునకై ద్వారమువద్ద నిలిచియున్నారు.

ధ్యానస్థా తుహ్మాస్ పాహునీ-మన అముచేఘాలే।
పరిత్వద్వచనామృత ప్రాశాయా-తే ఆతురఝాలే॥ 7

తా. ధ్యానమగ్నులైయున్న నిన్నుచూచి మా మనస్సులు మంచి అమృతమువంటి నీ పలుకులు వినడానికి కుతూహల పడుచున్నవి.

ఉఘడూని నేత్రకమలా - దీనబంధూ రమాకాంతా।
పాహిబా కృపాదృష్టీ - బాలకా జేశీ మాతా॥
రంజవీ మధురవాణి - హరితాప్ సాయినాథా। 8

తా॥ ఓ దీన బాంధవా! లక్ష్మీవల్లభా! కమలముల వంటి నీ నేత్రములను తెఱచి, తల్లి బిడ్డని ఏ విధమైన వాత్సల్యముతో చూచునో, అలాంటి ప్రేమతో మమ్ము చూడుము. ఓ సాయినాథా! మధురమైన మాటలతో నీ బిడ్డల తాపమును పోగొట్టుము.

అహ్మాంచ్ అపులే కార్యాస్తవ తుజ - కష్టవితో దేవా।
సహనకరశిల ఐకుని ధ్యావీ-భేట్ కృష్ణదావా।
॥ఉఠా॥ అధి॥ 9

తా॥ ఓ దేవా! మా పనుల కొఱకు నిన్ను కష్టపెటుచున్నాము. కృష్ణుడవైన నీవు సహనముతో మా మొఱ ఆలకించి నీ దర్శనభాగ్యమును మాకు ప్రసాదింపుము.

4. ప్రాతస్తవము

ఉఠా పాండురంగా అతా-దర్శన ద్యాసకళా।
ఝూలా అరుణోదయ సరళీ-నిద్రేచీ వేళా॥ 1

తా॥ నిద్రించే సమయమైపోయి అరుణోదయమైనది ఓ పాండురంగా! నీదర్శనమును మాకు యిమ్ము

సంతసాధూ మునీ అవఘే ఝూలేతీ గోళా।
సోడా శేజే సుఖేఅతా - బహుద్యా ముఖకమళా॥ 2

తా॥ సాధువులు, సంతులు, మునులు అందరూ మీ దర్శనమునకై వేచియున్నారు. నిద్ర సుఖమును వదలి దివ్యమంగళకరమైన నీ దర్శనము ప్రసాదించండి.

రంగమండపీ మహాద్వారీ - ఝూలీసే దాటీ।
మన ఉతా వీళ రూప - పహావయా దృష్టీ॥ 3

తా॥ మండప మహాద్వారమువద్ద వేచియున్న మా హృదయములు నీ దర్శనమునకై ఉప్పొంగిపోవుచున్నవి.

రాఈ రఖుమాబాయి తుహ్మా-యేఊదాయ్యాదయా।
శేజే హాలవునీ జాగే కరా దేవరాయా॥ 4

తా॥ ఓ తల్లీ రుక్మిణీదేవి। నీవైనా మాపై దయ జూపి, స్వామిని మేలుకొలుపుము తల్లీ।

గరుడ హనుమంత ఉభే-పాహతీవాట్
స్వర్గీచే సురవర ఘేఉని - ఆలే బో భాక్॥ 5

తా॥ గరుడహనుమంతులు మీ దర్శనమునకై నిలచియున్నారు. స్వర్గము నుండి దేవతలు వచ్చి మీ నామము స్మరిస్తూయున్నారు.

ఝాలే ముక్తద్వార్ లాభ్ - ఝాలా రోకడా।
విష్ణుదాస్ నామా ఉభా - ఘే ఉని కాకడా॥ 6

తా॥ విష్ణుదాసు, నామ దేవు ఉదయపు హారతి (కాకడా హారతి) తీసికొని మీ కొఱకు వేచియున్నారు. మీ తలుపులు తెఱచిన మాకెంతో ఆనందము కలుగును. ఓ ప్రభో! మేలుకొని మీ దర్శనమిమ్ము.

౫. అ భ ం గ ము

ఘే ఉని పంచారతీ - కరూ బాబాంచీ ఆరతీ।
ఉఠా ఉఠాహో బాన్ధవ ఓవాళూ హారమాధవ॥ 1

తా॥ ఓ సాయినాథా! అయిదు వత్తులతో నీకు హారతి యిచ్చెదము. ఓ బంధువులారా! లెండి, రండి. ఆ సాయి మాధవునకు హారతి యిద్దాము.

కరూనియా స్థిరమన-పాహుగంభీర హే ధ్యాన।
కృష్ణనాథా దత్తసాయి-జడో చిత్త తుఝేపాయీ॥ 2

తా॥ స్థిరమైన మనస్సుతో నీ ధ్యానమును చేస్తాము. ఓ కృష్ణనాథా! దత్తసాయి! మా మనస్సును ఎల్లప్పుడు నీ చరణార విందములపైననే నిలచునట్లు అనుగ్రహింపుము.

6. కాకడ హారతి

కాకడ ఆరతీ కరీతో - సాయినాథ దేవా।
చిన్మయ రూప దాఖవీ ఘేఉని - బాలక్ లఘుసేవా॥
॥కా। 1

తా॥ ఓ సాయినాథ! ఉదయపు హారతి చేసెదను.
ఈ బాలకుని చిన్న సేవను అంగీకరించి నీ దివ్య
తేజస్సు గల రూప దర్శనము నిమ్ము.

కామక్రోధ మద మత్సర ఆటుని - కాకడా కేలా।
వైరాగ్యాచే తూప్ ఘాలుని-మీతో భిజవీలా॥ 2

తా। కామ, క్రోధ, మద, మాత్సర్యములను కలపి వత్తిగా
చేపి, వైరాగ్యమనే నేతితో తడిపినాను.

సాయినాథ గురుభక్తి జ్వలనే - తోమీ పేట విలా।
తద్వృత్తీ జాళునీ గురూనే - ప్రకాశ పాడిలా।
ద్వైత తమా నాసునీ మిళవీ - తత్స్వరూపి జీవా।
చిన్మయ రూప దాఖ వీఘే ఉని - బాలక లఘుసేవా
॥కా॥ 3

తా॥ గురుభక్తియనే జ్యోతిని వెలిగించితిని. ఆ జ్యోతి
కాంతిలో నా గురు దేవుడు ప్రకాశించుచున్నాడు.
ద్వైతమనే భావము నశించి జీవుడే ఆ రూపమైనాడు
ఈ బాలకుని చిన్న సేవను అంగీకరించి నీ దివ్య
తేజస్సు గల రూప దర్శనము నిమ్ము.

భూ-ఖేచర వ్యాపూనీ అవఘే-హృత్కమలీ రాహసీ।
తోచి దత్త దేవ శిరిడీ - రాహుని పావ సీ॥ 4

తా॥ భూ-ఆకాశములందంతట వ్యాపించియున్న నీవు, హృదయ కమలములలోనూ యున్నది నీవే. దత్తాత్రేయుడవైన నీవే షిరిడీలో ప్రకాశించి ఆదరిస్తూ యున్నావు.

రాహుని యేథే అన్యత్రహి తూ-భక్తాస్తవ ధావసీ।
నిరసునియా సంకటా దాసా అనుభవ దావిసీ।
నకళే త్వల్లీలాహీ కోణ్యా - దేవావా మానవా।
చిన్మయ రూప దాఖవీఘే ఉని - బాలక లఘు సేవా॥ ॥కా॥ 5

తా॥ నీవు యిక్కడే యున్నప్పటికి, ఇతర ప్రాంతముల నున్న భక్తులను కనిపెట్టియుంటున్నావు. వారిని ఆపదల నుండి గట్టెక్కిస్తూ అనుభవములను ప్రసాదించుచున్నావు. నీ లీలలు మానవులమైన మాకే కాదు, దేవతలకు కూడ తెలియవు. ఈ బాలకుని చిన్న సేవను అంగీకరించి నీ దివ్య తేజస్సు గల రూపదర్శనమునిమ్ము.

త్వద్దృశే దుందు భీనే సారే - అంబర్ హే కోందలే।
సగుణమూర్తి పాహణ్యా ఆతుర జన శిరిడీ ఆలే॥ 6

తా॥ నీ కీర్తి యనే దుందుభి ఆకాశమందంతట మార్మ్రోగుచున్నది. సగుణరూపమైన నీ దర్శనముకై భక్త జనులు దూరప్రాంతముల నుండి షిరిడీ వచ్చినారు.

ప్రాశని త్వద్వచ నామృత అముచే - దేహ భ్రాన్
హర ఫలే।
సోడునియా దురభిమాన మానస - త్వచ్చరణీవా హిక్రే
కృపా కరూని సాయిమావులే దాసపదరి ఘ్యావా
చిన్మయ రూప దాఖవీ ఘే ఉని-బాలక లఘుసేవా॥
॥కా॥ 7

తా॥ అమృతము వంటి మీ మాటలు విని దేహభ్రాంతిని వీడినారు. భక్తులు వారి దురభిమానమును వదలి వారి మనస్సును నీచరణములపై నిలపినారు. ఓ సాయినాథా! కృపాదృష్టితో దాసులమైన మమ్ము అనుగ్రహించుము. ఈ బాలకుని చిన్న సేవను అంగీకరించి నీ దివ్యతేజస్సు గల రూప దర్శన మిమ్ము.

7 కాకడారతి

భక్తిచియా పోటీబోధ్ - కాకడా జ్యోతీ।
పంచప్రాణ జీవే భావే - ఓ వాహూ ఆరతీ॥ 1

తా॥ నాలోని భక్తియనే జ్యోతిని వెలిగించి నీకు ఉదయ హారతి యిచ్చుచున్నాము. జీవమైన పంచప్రాణములను నీకు హారతిగా యిచ్చుచున్నాను.

ఓవాళూ ఆరతీ మాఝూ - పండరీనాథా।
మాఝూ సాయినాథా।
ధోన్హీ కరజోడూనీ చరణీ - ఠేవిలా మాథా।
కాయ మహిమా వర్ణూ ఆతా సాంగణే కితీ।
కోటీ బ్రహ్మ హత్యా ముఖ - పాహతా జాతీ॥ 2

తా॥ మా పండరీనాథ స్వరూపమైన ఓ సాయినాథా! నీకు ఆరతి. నా రెండు చేతులను జోడించి, శిరస్సును నీ చరణ కమలముల యందుంచుచున్నాను. నీ మహిమను ఏమని వర్ణించగలను. నీ ముఖ దర్శనము వలన కోటి బ్రహ్మహత్యా పాతకములు నిర్మూలనమగును.

రాయీ రఖుమా బాయీ ఉభ్యా - దోఘీ దోభాహీ।
మయూర పిచ్ఛ చామరే ఢాళితి - ఠాయీంచ
ఠాయీ॥ 3

తా॥ రాయి-రఖుమాబాయి, ఇద్దరూ నీకు యిరువైపులా నిలచి నెమలి పింఛము చామరములతో వీచుచున్నారు.

తుకా హ్మణే దీపఘే ఉని - ఉన్మనీత శోభా।
విఠేవరీ ఉభాదిసే - లావణ్య గాభా॥

తా॥ తుకారామ్ దీపము పట్టుకుని స్తుతించుచుండగా ఆ పరమాత్ముడు యిటుకపై కనులకింపుగా వెలిగి పోవుచున్నాడు.

8. పదము

ఉఠా సాధు సంత సాధా - అపులా లేహిత!
జా ఈల్ జా ఈల్ హా నరదేహా - మగకై చా
భగవంత॥ 1

తా॥ ఓ సాధు సజ్జనులారా! లేవండి. మీకు హితమును చేకూర్చుకొనండి. ఈ దేహము నశించిపోతే భగవంతుని ఏలా తెలుసుకుంటాము.

ఉఠోనియా పహాటే బాబా - ఉభా అసే విటే।
చరణ తయాన్‌చే గోమటే అమృత-ధృష్టీ అవలోకా!!2

తా!! ఉదయముననే నిద్రలేచి యిటుకపై నిలచిన ఆ సాయి పాదపద్మములను అమృత దృష్టితో చూడండి.

ఉఠా ఉఠా హెూవే గేసీ చలా - జా ఉయారా
ఉళాసీ!
జళ తిల పాతకాన్‌చ్యా రాశీ - కాకడ ఆరతి
దేఖిలియా॥ 3

తా॥ లేవండి, లేవండి! త్వరగా ఆలయమునకు వెళదాము. కాకడ హారతిని దర్శించి నట్లయితే మన పాపములు అన్నియు నశించును.

జాగేకరా రుక్మిణీవర - దేవ అహే నిజసురాత్।
వేగేలింబ లోణ్ కరా - దృష్టహెూ ఈల్ తయాసీ॥ 4

తా॥ రుక్మిణీ వల్లభుని నిద్రనుండి మేల్కొలపండి. నీవు దేవతలందరికి దేవుడవు. త్వరగా వెన్న నివేదన చేయండి. లేకుంటే దృష్టి దోషము తగులుతుంది.

దారీ బాజంత్రీ వాజతీ - డోల్ ఢమామే గర్జతీ।
హెూత సే కాకడ ఆరతీ మఝ్యా-సద్గురు రాయాచీ॥ 5

తా॥ మహాద్వారము వద్ద డోలు-భజంత్రీ వాయిద్యములు మ్రోగుతూ యున్నవి. మా సద్గురు రాయునకు ఉదయ హారతి జరుగుచున్నది.

సింహనాద శంఖ భేరి - ఆనంద హెూతసె
మహాద్వారీ।
కేసవరాజ వితేవరీ - నామా చరణ వందితో॥ 6

తా॥ మహాద్వారము వద్ద శంఖముచే సింహనాదము చేయబడుచున్నది. నామ దేవుడు కేశవరాజైన విఠలుని పాదాలకు వందనము చేయుచున్నాడు.

భ జ న

సాయినాథ గురు మాఝో ఆయీ -
మజలా ఠావ ద్యావా పాయీ।
దత్తరాజ గురు మాఝో ఆయీ -
మజలా ఠావ ద్యావా పాయీ॥ ॥2సార్లు॥

శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహారాజ్‌కీ జై

తా॥ సాయినాథగురూ నీవే మా తల్లివి. నీ పాదముల వద్ద మాకు స్థానము నిమ్ము, దత్తరాజ గురు నీవే మాతల్లివి నీ పాదముల వద్ద మాకు స్థానమునిమ్ము శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహారాజ్‌కీ జయము కలుగుగాక.

9. శ్రీ సాయినాథ ప్రభాతాష్టకము

ప్రభాత సమయీా నభా-శుభ రవీ ప్రభా ఫాకలీ।
స్మరే గురుసదా అశా - సమయిత్యా ఛళే నాకలీ।
హ్మాణోని కరజోడునీ - కరు అతా గురు ప్రార్థనా।
సమర్థ గురు సాయినాథ్-పురవీ మనోవాసనా॥ 1

తా॥ ప్రభాత సమయమున సూర్యుడు ఆకాశమున ప్రకాశించుచున్నాడు. ఆ సమయములో గురు నామమును ఎల్లప్పుడు స్మరించేవారిని కలి ఏమియు చేయజాలదు. కనుక చేతులను జోడించి గురువును ప్రార్థిద్దాము. సమర్థ గురువైన సాయి నాథుడు మనోభీష్టములను తీర్చును.

తమా నిరసి భానుహా - గురుహి నాసి అజ్ఞానతా।
పరంతు గురుచీ కరీ-నరవిహీ కధీ సామ్యతా।
పున్హా తిమిరజన్మ ఘే గురుకృపేని అజ్ఞానతా।
సమర్థ గురు సాయినాథ్ - పురవీ మనో వాసనా॥ 2

తా॥ సూర్యుడుదయించి చీకట్లను పారద్రోలినట్లు గురువు అజ్ఞానమును నశింపజేయును. అయితే సూర్యుని, గురువుతో పోల్చతగదు. తిరిగి సాయంత్రముఅవగనే చీకట్లు విస్తరించును. కాని గురుకృపతో నశించిన అజ్ఞానము తిరిగిరాదు. సమర్థగురువైన సాయినాధుడు మనోభీష్టములు తీర్చును.

రవీ ప్రగట హోయా ఉని - త్వరిత ఘాలవీ తిలసా।
తసా గురుహి సోడవీ - సకల దుష్కృతీ లాలసా।
హరోని అభిమానహీ - జడవి తత్పదీ భావనా।
సమర్థ గురు సాయినాథ్ - పురవీ మనో వాసనా॥ 3

తా॥ సూర్యుడు ప్రకటన అగుటతోడనే అంధకారముతో సహా నిద్రమత్తు కూడ నశించును. అలాగే గురు కృపతో మన పాప కర్మములు నశించును. అభిమానమును విడచి ఆయన పాదములపై మనస్సును లగ్నము చేయుదము. సమర్థ గురువైన సాయి నాథుడు మనో వాంఛలను తీర్చును.

గురూసి ఉపమా దిసే విధిహరీ హరాంచీ ఉణీ।
కుఠోని మగ్ ఏఇతీ - కవనియా ఉగీ పాహుణీ।
తు రీుచ ఉపమా తులా - బరవి శోభతే సజ్జనా।
సమర్థగురు సాయినాథ్ - పురవీ మనోవాసనా॥ 4

తా॥ గురువుతో బ్రహ్మ-విష్ణు-మహేశ్వరులను పోల్చ వీలులేదు. గురువు ప్రపంచములోని వారిని తరింప చేయుటకు ఉద్భవించిన వారు.

పోల్చతగినవారెవరున్నారు? నీకు నీవే సాటివని మహనీయులు కీర్తించుచున్నారు. సమర్థ సద్గురువైన సాయినాధుడు మనోభీష్టములను తీర్చును.

సమాధి ఉతరోనియా - గురుచలా మశీదికడే।
త్వదీయ వచనోక్తితీ - మధుర వారితీ సాకడే।
అజాతరిపు సద్గురో - అఖిల పాతకా భంజనా।
సమర్థగురు సాయినాథ్ పురవీ మనోవాసనా॥ 5

తా॥ ధ్యాన సమాధిని విరమించి, మశీదుకు వచ్చి మీ యొక్క మధుర మైన మాటలతో మా కష్టములను పోగొట్టుము. శత్రువులేలేని సద్గురు! మాపాపము లన్నింటిని పారద్రోలుము. సమర్థ సద్గురువగు సాయినాధుడు మనోభీష్టములను తీర్చును.

అహా సుసమయా సియా-గురు ఉఠోనియా బైసలే।
విలోకుని పదాశ్రితా - తదియ ఆపదే నాసిలే॥
అసా సుహిత కారియా - జగతి కోణిహీ అన్యనా।
సమర్థ గురుసాయినాథ్ - పురవి మనోవాసనా॥ 6

తా॥ అహా! ఇది ఎంత శుభసమయము. గురువు లేచి కూర్చున్నారు. తనపాదములనాశ్రయించిన వారిని చూచి, వారి ఆపదలను తొలగించుచున్నారు. ఈ జగత్తులో ఈ విధముగా మేలును చేసేవారు ఇంకెవ రున్నారు. సమర్థసద్గురు సాయినాధుడుమనోభీష్టములు తీర్చును.

అసే బహుత శాహణా-పరినజ్యా గురుంచీ కృపా।
నతత్స్వహిత త్యాకళే-కరిత సే రికామ్యాగఫా।
జరీ గురుపదా ధరీ - సుదృడ భక్తినేతో వనా।
సమర్థగురు సాయినాథ్ - పురవీ మనోవాసనా॥ 7

తా॥ తెలివియంతయున్నను గురుకృపలేనిచో తన హితమేమో తెలియక తనజీవితమును వ్యర్థముగా గడుపును. గురుపాదములయందు ధృడమైన భక్తితో యున్న, సమర్థ సద్గురు సాయినాథుడు మనోభీష్టము తీర్చును.

గురో వినతిమీ - కరీ హృదయ మందిరీ యాబసా।
సమస్త జగ్ హే గురు-స్వరూపచి ఠసో మానసా।
కరో సతత సత్కృతీ-మతి హిదే జగత్పావనా।
సమర్థ గురు సాయినాథ్ - పురవీ మనోవాసనా॥ 8

తా॥ గురూ! నేను మనవి చేసుకుంటున్నాను. నా హృదయమందిరములో నివసించి, ఈ సమస్త జగత్తు గురుస్వరూపమేనని నాకు అనుభవమును ప్రసాదింపుము. ఎల్లప్పుడూ ఈ జగత్తుకు హితమును కలిగించు మంచిపనులు చేయునట్లు అనుగ్రహించండి. సమర్థ సద్గురు సాయినాథుడు నా మనోభీష్టములు తీర్చును.

స్రగ్ధరా

ప్రేమేయా అష్టకాశీ పడుని గురువరా -
ప్రార్థి తే జే ప్రభాతీ।
త్యాంచే చిత్తాసి దేతో అఖిల హరునియా -
భ్రాంతి మీనిత్యశాన్తి॥
ఐసేహా సాయినాథే కథుని సుచవిలే-
జేవియాబాల కాశీ।
తేవిత్యా కృష్ణపాయీ - నముని సవినయే
అర్పితో అష్టకాశీ॥

శ్రీ సచ్చితానంద సద్గురు సాయినాథ్ మహారాజ్‌కీ జై
తా॥ ప్రభాత సమయములో యీ గురు అష్టకాన్ని
ఎవరైతే పఠించుచూ ప్రార్థించెదరో, అట్టివారి
చిత్తములోని భ్రమలన్నియు తొలగి, అపారమైన
శాంతి లభిస్తుంది అని సాయినాథుడు ఏ విధముగా
బాలకునకు సూచింపజేసెనో,అదేవిధముగా రచయిత
ఈ అష్టకమును నమస్కరించి సమర్పించు
కుండున్నాడు.

10వ పదము

సాయిరహమ్ నజర్‌కరనా, బచ్చోంకా పాలన కరనా
సాయిరహమ్ నజర్‌కరనా, బచ్చోంకా పాలన కరనా
జానా తుమనే జగత్పసారా, సబ్‌హీ ఝూట్ జమానా
జానా తుమనే జగత్పసారా, సబ్‌హీ ఝూట్ జమానా
॥సాయిరహమ్॥ 2సార్లు

మై అంథాహా బందా ఆపకా, ముఝసే
ప్రభుదిఖలానా
మై అంథాహా బందా ఆపకా, ముఝసే
ప్రభుదిఖలానా ॥సాయిరహమ్॥ 2సార్లు
దాసగణు కహే అబ్ క్యాబోలూ, థక్ గయి మేరీరసనా
దాసగణు కహే అబ్ క్యాబోలూ, థక్ గయి మేరీరసనా
॥సాయిరహమ్॥ 2 సార్లు

తా॥ ఓ సాయినాథా! నీ అనుగ్రహదృష్టిని ప్రసాదించి, బాలకులను పాలించుము. ఈ జగత్తంతయు అసత్యమని నాకు తెలుసు. కాని నేను అసంగతి తెలియని అంధుడను. మాకు నీ దర్శనము నిమ్ము. నానాలుక అలసి పోయినది. యింక నేను ఏమి చెప్పగలను అని దాసగుణ అనెను.

11వ పదము

రహమ్ నజర్ కరో। అబ్ మోరే సాయీ।
తుమబీన సహీ ముఝే మాబాప్ భాయీ॥
రహమ్ నజర్ కరో।

తా॥ ఓ సాయినాథా! నన్ను దయతో చూడుము. నీవు తప్ప నాకు తండ్రి, సోదరుడు ఎవరులేరు. నన్ను అనుగ్రహింపుము.

మై అంధాహూ బందా తుహ్మారా।
మై అంధాహూ బందా తుహ్మారా।

మైనా జానూ! మైనా జానూ! మైనా జానూ॥
అల్లా యిలాహి। రహమ్ నజర్‌కరో ॥రహమ్॥

తా॥ నేను అజ్ఞానిని, నీకు బందీని. భగవంతుడెవరో సత్యమేదో నాకు తెలియదు. నన్ను అనుగ్రహింపుము

ఖాలీ జమానా, మైనేగమాయా। ఖాలీ జమానా, మైనే గమాయా
సాథీ ఆఖర్‌కా। సాథీ ఆఖర్‌కా। సాథీ ఆఖర్‌కా।
కియానకోయి। రహమ్ నజర్‌కరో ॥రహమ్॥ 2సార్లు

తా॥ నాజీవితమంతయు వ్యర్థముగా గడిపినాను. అంత్య సమయములో నాతో వచ్చేవారెవరో నాకు తెలియదు. నన్ను అనుగ్రహింపుము.

అపనే మస్‌జిద్‌కా ఝాడూ గనూహై।
అపనే మస్‌జిద్‌కా ఝాడూ గనూహై।
మాలిక్‌హమారే। మాలిక్‌హమారే। మాలిక్‌హమారే।
తుమ్ బాబా సాయి। రహమ్ నజర్‌కరో
॥రహమ్॥ 2సార్లు

తా॥ ఈ దాసగణు నీ మసీదు శుభ్రముచేయు చీపురు వంటివాడు. నీవే నా యజమానివి. ఓ సాయిబాబా! నీవు నన్ను అనుగ్రహింపుము.

12వ పదము

తుజకాయ దే ఉ సావళ్యామి ఖాయా తరియో। ॥తుజ॥
మీదుబళి బటిక నామ్యాచి జాణ శ్రీహరీ। ॥మీ॥
ఉచ్ఛిష్ట తులా దేణేహి గోష్ట నాబరియో ॥ఉచ్ఛిష్ట॥
తూ జగన్నాథ్, తుజదే ఉకశీరే బాకరీ ॥తూ॥

తా॥ ఓ శ్యామసుందరా! నీవు ఆరగించుటకు నైవేద్యమే మివ్వగలను. ఓ శ్రీ హరి నేనేమో దాసిని, నీవేమో జగన్నాధుడవు. ఉచ్ఛిష్టమును ఏలా సమర్పించేది. నేను దీనురాలిని. జగన్నాధుడవైన నీకు ఈ రొట్టె ముక్కను ఏలా యిచ్చేది.

నకోఅంత మదీయపాహూ సఖ్యాభగవంతా, శ్రీకాంతా
మధ్యాహ్న రాత్ర ఉలటోని గేలీహా ఆతా- అణచిత్రా
జ-హెూ ఈల్ తు ఝూరే కాకడా కిరా ఉళా
తరియో ॥జహూ॥
అణతీల్ భక్తనైవేద్యహి నానాపరీ। అణతీల్ భక్తనై
వేద్యహి నానాపరీ ॥తుజ॥

తా॥ ఓ భగవంతా! శ్రీ కాంతా! నాతో సఖ్యత కలిగ యుండుము. మధ్యాహ్న సమయము దాటినది. రాత్రి గడచిపోయినది. నీ దర్శనమునకై వచ్చెదము. కాకడ హారతి ప్రారంభమగుచున్నది. భక్తులంతా నీకు అనేక నివేదనములు సమర్పిస్తారు.

13వ పదము

శ్రీ సద్గురు బాబా సాయి - ఓ శ్రీసద్గురు బాబా సాయి
తుజవాచుని ఆశ్రయ నాహీ భూతలీ ॥తుజ॥
మీ పాపి పతిత ధీమందా ॥మీ॥
తారణే మలా గురునాథా ఝుడ కరీ ॥తార॥

తా॥ శ్రీ సద్గురు సాయిబాబా! ఈ భూమిపై నీవు తప్ప నాకు ఆశ్రయము లేదు. నేను పాపిని, పతితుడను మందబుద్ధి గలవాడను. నీవుతప్ప నన్ను రక్షించగల సమర్థులు ఎవరున్నారు. త్వరగా వచ్చి నన్ను రక్షింపుము.

తూ శాంతి క్షమే చామేరూ ॥తూశాంతి॥
తుమి భవార్ణ వీచే తారూ గురువరా। ॥తుభ॥
గురువరా మజసి పామరా, అతా ఉద్ధరా
త్వరితలవలాహీ ॥త్వరి॥
మీ బుడతో భవ భయ డోహీ ఉద్ధరా ॥మీబు॥
॥శ్రీ సద్గురు॥

తా॥ నీవు మేరువ వలె శాంతియుతుడవు. క్షమాగుణము కలవాడవు. సంసార సాగరము నుండి తరింపజేయు గురుదేవుడవు. ఓ గురుదేవా! పామరులమైన మమ్ము

త్వరగా ఉద్ధరింపుము. మేము ఈ సంసార సాగరములో మునిగిపోతూయున్న మమ్ముద్ధరింపుము.

శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ మహారాజ్‌కి జై!

(పుష్పములు చల్లవలయును.)

రాజాధిరాజ యోగిరాజ పరబ్రహ్మ సాయినాథ్ మహారాజ్

శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహారాజ్‌కి జై

కాకడ హారతి కార్యక్రమము సమాప్తము.



మధ్యాహ్న హారతి

ప్రతి రోజు మధ్యాహ్నం ధూప, దీపానంతరము పంచభక్ష్యములతో బాబాకు భోజనమును నైవేద్యము పెట్టిన తరువాత, పంచారతిలో ఐదువత్తులను వెలిగించి ఆ పంచారతిని ఒక పళ్ళెములో పెట్టుకొని మధ్యాహ్నం గం. 12-00 లకు హారతి యివ్వవలెను.

శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహారాజ్ కి జై!

అ భ ం గ ము

ఘేవుని పంచారతీ కరూ - బాబాన్సీ ఆరతీ।
సాయిసీ ఆరతీ కరూ బాబాన్సీ ఆరతీ॥ 1

తా.। సాయిబాబా! మీకు పంచారతి చేసెదము.

ఉఠా ఉఠా హెూ బాన్ధవ-ఓవాళూ హార మాధవ।
సాయి రా మాధవ - ఓ వాళూ హార మాధవ॥ 2

తా॥ ఓ సాయి బంధువులారా! లేవండి, లేవండి. సాయి రా మాధవునకు ఆరతిని చేయుదము.

కరూనియా స్థిర మన - పాహూ గంభీర హేధ్యాన।
సాయి చే హేధ్యాన - పాహూ గంభీర హే ధ్యాన॥ 3

తా॥ మనస్సును స్థిరపరచుకొని గంభిరముగా సాయి ధ్యానము చేయుదము.

కృష్ణనాథ దత్తసాయి - జడో చిత్త తు ఝే పాయీ।
చిత్త బాబాసాయీ - జడో చిత్త తు ఝో పాయీ॥ 4

తా॥ ఓ కృష్ణనాథుడవైన దత్తసాయీ! మా మనస్సును మీ పాదముల యందు నిలచునట్లు చేయుము. ఓ బాబా సాయీ! మా చిత్తమును నీ పాదముల యందు స్థిరముగా నిలచునట్లు చేయుము

2 ఆరతి

ఆరతి సాయిబాబా! సౌఖ్య దాతార జీవా।
చరణ రజతాలి। ద్యావా దాసా విసావా!
భక్తా విసావా! ఆరతి సాయిబాబా॥ 1

తా॥ ఓ సాయిబాబా! నీకు ఆరతి. జీవులందరికీ సౌఖ్యమును ప్రసాదించువాడా! నీ దాసులను, భక్తులను నీ పాద ధూళి యందు విశ్రమింపనిమ్ము. ఓ సాయిబాబా! నీకు ఆరతి.

జాళునియా అనంగ! స్వ స్వరూపీ రాహే దంగ।
ముముక్షు జనదావీ। నిజడోళా శ్రీరంగ।
డోళా శ్రీ రంగ ఆరతి సాయిబాబా॥ 2

తా॥ నీవు కామమును నిర్మూలించావు. స్వస్వరూపములో యున్నావు. ముముక్షువులకు జ్ఞానదృష్టిని ప్రసాదించుము. ఓ సాయిబాబా! నీకు ఆరతి.

జయా మనీ జైసాభావ। తయా తైసాఅనుభవ।
దావిసి దయాఘనా। ఐసి తుఝీహి మావ।
తుఝీహి మావ ఆరతి సాయి బాబా॥ 3

తా॥ ఎవరిభావము ఏలాయుంటే ఆలాఅనుభవమిస్తున్నా
ఓ దయాఘనా। యిదే మీ సిధానము. ఓ సాయిబాబా
నీకు ఆరతి

తుమచే నామ ధ్యాతా। హరే సంస్కృతి వ్యథా।
అగాధ తవ కరణీ। మార్గ దావిసీ అనాథా।
దావిసీ అనాథా। ఆరతి సాయిబాబా॥ 4

తా॥ మీ నామస్మరణ చేస్తూవుంటే ఈ సంసార వ్యథ
అంతా హరించిపోతుంది. మీ కృత్యములు అగాధ
మైనవి. అనాథలకు మార్గమును చూపుదువు. ఓ
సాయిబాబా నీకు ఆరతి.

కలియుగీ అవతార। సగుణ బ్రహ్మసచారా।
అవతీర్ణ ఝూలాసే। స్వామిదత్త దిగంబర।
దత్తదిగంబర। ఆరతి సాయబాబా॥ 5

తా॥ ఈ కలియుగ అవతారిగా, సగుణరూపముగా
అవతరించిన బ్రహ్మవు. దత్తదిగంబరునిగా అవత
రించిన ఓ సాయిబాబా! నీకు ఆరతి.

అఠాదివసా గురువారీ। భక్త కరీ తివారీ।
ప్రభుపద పహావాయా। భవభయానివారీ।
భయానివారీ। ఆరతి సాయిబాబా॥ 6

తా॥ ప్రతి 8వ రోజైన గురువారము భక్తులు నిన్ను
దర్శించి, నీ పాదములనాశ్రయించుటకు వస్తారు.
వారి భవబంధములను నివారించెదవు. ఓ సాయి
బాబా! నీకు ఆరతి.

మా ఝూ నిజద్రవ్య ఠేవ। తవచరణ రజసేవ।
మా గణే హేచి ఆతా తుహ్మాదేవాధి దేవా।
దేవాధిదేవా। ఆరతి సాయిబాబా॥ 7

తా॥ మీ పాదధూళి సేవయే మాకు నిజమైన పెన్నిధి. ఓ దేవాధి దేవ ఇదే మా ప్రార్థన. ఓ సాయిబాబా। నీకు ఆరతి.

ఇచ్ఛితా దీనచాతక। నిర్మలతోయ నిజసూఖ।
పాజవే మాధవాయా। సంభాళ అపూలిబాక।
అపూలి బాక ॥ఆరతి॥ 8

తా॥ చాతక పక్షికోరినట్లు నిర్మల జలమునే అది త్రాగును ఓ మాధవ నా మొర ఆలకించి నీ స్వరూప జలముచే త్రాగునట్లనుగ్రహింపుము. ఓ సాయిబాబా! నీకు ఆరతి.

3 ఆరతి

జయదేవ జయదేవ దత్తా। అవధూత ఓ సాయీ
అవధూతా।
జోడునికర తవ చరణీ ఠేవితో మాథా।
జయదేవ జయదేవ॥

తా॥ ఓ దేవా। జయము, జయము. ఓ దత్త అవధూత, ఓ సాయి అవధూత, నా చేతులను జోడించి నీ పాదములపై యుంచాను. ఓ దేవా। నీకు జయము, జయము.

అవతరసీ తూ యేతా ధర్మాన్ తేగ్లానీ।
నాస్తీకా నాహీ తూ లావిసి నిజభజనీ।
దావిసినానా లీలా అసంఖ్య రూపానీ।
హరసీ దీనాన్ చేతూ సంకట దినరజనీ॥ ॥జయ॥1

తా॥ ధర్మమునకు ఎప్పుడైతే హాని కలుగునో అప్పుడు నీవు అవతరించి, నాస్తికులను కూడ నీ యొక్క భజనలోకి లాగుతావు. అసంఖ్యమైన లీలలను ఎన్నో రూపములలో చూపెదవు. రాత్రింబగళ్ళు దీనుల కష్టములను పోగొట్టెదవు. ఓ దేవా। నీకు జయము జయము.

యవన స్వరూపి ఐక్యా దర్శన త్వాది ధలే।
సంశయ నిరసునియా త ద్వైతా ఘాలవిలే।
గోపీ చందా మందా త్వాన్ చీ ఉద్ధరిలే।
మోమినవంశీ జన్మనిలోకా తారియలే ॥జయ॥ 2

తా॥ మీరు యవన స్వరూపిగా దర్శనమిస్తారు. ద్వైత భావమును విడనాడి సమత్వపు భావనను కలిగిస్తారు. గోపిచందుని లాటి మంద బుద్ధులను కూడ ఉద్ధరిస్తారు. మోమిన వంశములో ఉద్భవించి లోకులను తరింపజేసితివి. ఓ దేవా। నీకు జయము, జయము.

భేదన తత్త్వీ హిందూ యవనాన్ చా కాహీ।
దావా యాసి ఝాల పునరపి నరదేహీ।
పాహసి ప్రేమానేన్ తూ హిందూ యవనాహీ।
దావిసి ఆత్మత్వానే వ్యాపక్ హా సాయీ॥ ॥జయ॥ 3

తా॥ హిందు - ముస్లిమ్ మతాల మధ్య భేదము లేదని తెలుపుటకు నీవు మానవ శరీరముతో జన్మించావు. హిందూ-ముస్లింలను ప్రేమతోచూచి, అందరిలోవున్న ఆత్మతత్త్వము ఒక్కటేయని దర్శింపజేశావు. ఓదేవా! నీకు జయము, జయము.

దేవా సాయినాథా త్వత్పదన తహ్వావే।
